క్లుప్తంగా

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థి తల్లికి నగదు అందజేస్తున్న పెన్షనర్లు

తాడిపత్రి అర్బన్: గత మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. శుక్రవారం స్థానిక జేసీఎస్ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులు హర్షవర్ధన్‌కు రూ.5వేలు, కరిష్మాకు రూ.3వేలు, జాస్మిన్‌కు రూ.2వేలను ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి, పెన్షనర్లు వీరారెడ్డి, ఆదినారాయణస్వామి, హనుమంతరెడ్డి, నరసింహులు, సుబ్రమణ్యం, రమణరాజు, కరుణాకర్, రమణ, వెంకట్రామయ్య, పుల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్,విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్సిడీ కందులు సద్వినియోగం చేసుకోండి

గుంతకల్లు రూరల్: ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న కంది విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ స్వాతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంతకల్లు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లోనూ ఎల్ఆర్‌జీ –52 రకం కంది విత్తనాన్ని సబ్సిడీతో అందజేస్తున్నామని, కావలసిన రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ నెల 22వ తేదీ నాటికి కంది విత్తన పంపిణీ కార్యక్రమం ముగుస్తున్న నేపథ్యంలో అవసరమైన రైతులు త్వరపడాలన్నారు. కంది విత్తనాలు 4 కిలోల బ్యాగు ధర సబ్సిడీ పోనూ రూ.391.44 రైతులు చెల్లించాలని ఆమె తెలిపారు.

డెంగీపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రి టౌన్: డెంగీ వ్యాధి నియంత్రణపై ప్రజలను చైతన్య పరుస్తూ శుక్రవారం ఉదయం తాడిపత్రిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ తాడిపత్రి సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ రజక వీధిలోని సచివాలయం నుంచి కుమ్మర వీధి మీదుగా పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డెంగీ, మలేరియా వ్యాధుల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సలర్ ఆదిశేషయ్య, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జలధికి తరలిన పీర్లు



పీర్లస్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు: మొహర్రం వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని పీర్లస్వాములను శుక్రవారం ఉదయం అగ్నిగుండ ప్రవేశం చేయించి సాయంత్రం పెన్నానదిలో జలధికి తరలించారు. కోర్కెలు నెరవేరిన భక్తులు చక్కెర, బెల్లం, ఎండు కొబ్బరి గిన్నెలతో పాటు ముడుపులు కానుకలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

జెడ్పీ మాజీ సభ్యుడి మృతి



కేసీ నారాయణ (ఫైల్)

పుట్లూరు: మండలంలోని కడవకల్లు గ్రామానికి చెందిన జెడ్పీ మాజీ సభ్యుడు కేసీ నారాయణ(70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు ఆ పార్టీ జెడ్పీటీసీగా 1999 నుంచి 2004 వరకూ పని చేశారు. ఆయన మృతిపై పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శికి సన్మానం

గుత్తి: పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఇటీవల లయన్స్ క్లబ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన రాఘవేంద్ర స్వామి(చిన్ని)ని మిత్రులు ఘనంగా సన్మానించారు. మిత్ర బృందం సభ్యులు లాయర్ ఇస్మాయిల్ , మైనుద్దీన్, ఉపాధ్యాయులు కేటీ రమణ, సిల్లమల శీనా, ప్రదీప్, అధ్యాపకులు శ్రీకరం గోవిందరాజులు, వాసు, నాగ శేఖర్, ఫైనాన్సియర్లు ఆర్‌బి కృష్ణమూర్తి, ఓబుళపతి, అమృత్ సినిమా థియేటర్ మేనేజర్ మర్తాడు దాదా ఖలందర్, నూర్, కటిక అన్వర్ తదితరులు రాఘవేంద్ర స్వామిని శాలువాలు, పూల మాలలతో సత్కరించారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ఘనంగా వన మహోత్సవం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వక్తల పిలుపు



గుంతకల్లు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న మెప్మా సీఎంఎం భవాని, మహిళలు

గుంతకల్లుటౌన్: పచ్చని చెట్లే..ప్రగతికి సోపానాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ (సీఎంఎం) భవాని సూచించారు. కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళా సంఘాల సభ్యులతో కలసి మొక్కలు నాటి నీరు పోశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళా తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో సీఓ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌పీలు, డ్వాక్రా లీడర్లు పాల్గొన్నారు.

పామిడి: చెట్లు ప్రగతికి మెట్లు అని పామిడి మెప్మా టీఎంసీ చంద్రశేఖర్ అన్నారు, శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో స్థానిక భవితా కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన హరిత వనమహోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చెట్ల సంరక్షణ చేపట్టి మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లకుండా జాగ్రత్త పడాలన్నారు. అనంతరం ఆయన ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలంలోని చెర్లోపల్లిలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. అటవీశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వీఆర్వో ప్రభాకర్ పాల్గొన్నారు.

యల్లనూరు: ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీఓ వీరరాజు సూచించారు. శుక్రవారం ఆయన ఏపీఓ షబ్బీర్‌బాషాతో కలసి మండల పరిషత్ కార్యాలయ ఆవరణ నాటే కార్యక్రమంచేపట్టారు. కార్యక్రమంలో ఈసీ బబ్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రతాప్, శంకర్, అదిల్, శ్రీనివాసులు, ఫీస్టెంట్లు వెంకట్రామిరెడ్డి, నాగభూషణ, రుషికేష్, కంప్యూటర్ ఆపరేటర్ చంద్ర, అటెండర్ కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



పామిడిలోని భవితా కేంద్రం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో మొక్క నాటుతున్న దృశ్యం



పుట్లూరు మండలం చెర్లోపల్లి గ్రామ సచివాలయం సమీపంలో మొక్కలు నాటుతున్న అధికారులు



యల్లనూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ వీరరాజు

పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న తహసీల్దార్ భారతి

గుత్తి రూరల్: మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి నిధులను కేటాయించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలలో అన్ని శాఖలలో జరిగిన ప్రగతి, ప్రతిపాదనలను ఆయా శాఖల అధికారులు వివరించారు. గ్రామాల్లో తాగు నీటి సమస్య అధికంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని సర్పంచ్‌లు కోరారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఒక్క రూపాయి కూడా నిధులను కేటాయించలేదని లచ్చానుపల్లి, శ్రీపురం గ్రామాల సర్పంచ్‌లు మజ్జిగ గోపాల్, రామలింగమయ్య తదితరులు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధిక, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ భారతి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది అబ్దుల్, రాజేష్, వాసు, సర్పంచ్‌లు చిన్న ఆంజనేయులు, రమేష్, పాపన్న, వెంకటేష్, ఎంపీటీసీలు చిన్న వీరన్నగౌడ్, లాలెప్ప, సుమలత, శంకరమ్మ, కార్యదర్శులు ధనలక్ష్మి, ప్రవీణ్, ఏపీఓ మద్దిలేటి, ఏఓ ముస్తాక్ అహ్మద్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి



జూలకాల్వ గ్రామంలో దానిమ్మ పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి శైలజ

శింగనమల: దానిమ్మ పంటలో అధిక దిగుబడి కోసం సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని బీకేఎస్ ఉద్యాన అధికారి శైలజ సూచించారు. శుక్రవారం మండలంలోని జూలకాల్వ గ్రామంలో దానిమ్మ, అరటి, చీని పంటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ దానిమ్మ పంట వాడుదశలో ఉన్నందున ఆధిక దిగుబడి కోసం కొమ్మల కత్తిరించాలన్నారు. కత్తెరలను డెటాల్ సొల్యూషన్‌లో ముంచిన తరువాత కొమ్మలను కత్తిరించుకోవాలన్నారు. తద్వారా బ్యాక్టీరియా తెగులు నివారించుకోవచ్చన్నారు. కొమ్మలను కత్తిరించుకున్న తరువాత 100 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ పొడిని, మొక్క మొదలు చుట్టూ వేయాలన్నారు. లేకుంటే 25 గ్రాముల బ్లీచింగ్ పౌడర్‌ను ఒక లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. పది రోజులు తరువాత పంట పైత కాయ దశలకు ఇవ్వాల్సిన ఎరువులు 19:19:19, 13:0:45, సూక్ష్మ దాతో మిశ్రమ ఎరువులను ఒక ఎకరానికీ మూడు కిలోల చొప్పున డ్రిప్పులలో పంపించాలన్నారు. మొదటి దశలోనే ఆకులపైన, కొమ్మలపైన, బ్యాక్టీరియా తెగులు కనిపిస్తే సూడోమోనాస్ జీవన ఎరువును ఎకరాకు రెండు కిలోలు, పశువుల ఎరువుతో పాటు కలిపి మొక్కల మొదలు దగ్గర వేసి నీరు పెట్టాలన్నారు. తెగుళ్ల అరికట్టడం వలన ఆధిక దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో వీఏహెచ్ పవన్, రైతులు పాల్గొన్నారు.

మైనింగ్ నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి

పెద్దవడుగూరు: మండలంలోని క్రిష్టిపాడులో ఉన్న సర్వే నెంబర్– 7 లో బలపం, డోలమైట్ తవ్వకానికి సంబంధించి మైనింగ్ నిర్వహణ కోసం శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మైనింగ్ నిర్వహణతో ఎంతో ఉపయోగమన్నారు. అనంతరం మైనింగ్ నిర్వహణ వల్ల కలిగే లాభాలను యాజమాన్యం వివరించింది. అనంతరం ప్రజలు కాలుష్య నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి అడిగారు. కార్మికులకు యాజమాన్యం కల్పించాల్సిన మౌలిక వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. యజమానులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా, పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో రామ్మోహన్‌రావు గని యాజమాన్యం వారు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ అధికారి కిషోర్‌రెడ్డి, తహసీల్దార్ శేషారామ్‌సింగ్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండండి



బుక్కరాయసముద్రంలో మాట్లాడుతున్న తహసీల్దార్ హనుమంత్ నాయక్



శింగనమలలో మాట్లాడుతున్న తహసీల్దార్ మోహన్‌బాబు

బుక్కరాయసముద్రం/శింగనమల/గుత్తిరూరల్/గార్లదిన్నె: వర్షాకాలంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హనుమంత నాయక్, ఎంపీడీఓ శోభారాణి సూచించారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు రానున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లింగా నాయక్, ఏఓ శ్యాంసుందర్‌రెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ, సీహెచ్‌ఓ మోహన్‌రావు, ఏపీఓలు పోలేరయ్య, సుజాత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జనార్ధన్, ట్రాన్స్‌కో ఏఈ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, వీఆర్వో, ఆర్‌ఐలు, రెవెన్యూ సిబ్బందితో తహసీల్దార్ మోహన్‌బాబు సమావేశం నిర్వహించారు. ఈ నెల 21న జిల్లాలో భారీ వర్షాలు పడేవకాశం ఉందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా భారీ వర్షాల వల్ల ప్రజలు,రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని గుత్తి ఏఓ ముస్తాక్ అహ్మద్, గార్లదిన్నె డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు.

హనుమద్ వాహనంపై పాండురంగస్వామి



హనుమద్ వాహనంపై రుక్మిణీ పాండురంగస్వామి ఊరేగింపు దృశ్యం



కన్యకా పరమేశ్వరిని పూజిస్తున్న వాసవీ మాతృమండలి సభ్యులు

పామిడి: పట్టణంలో డబ్బేదార్ ఫిర్కా, రంగసుబేఫిర్కా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుక్మిణీ పాండురంగస్వామి ఆషాడ మాస బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో నాలుగో రోజుకు చేరాయి. స్థానిక పెద్ద, చిన్న విఠోబ దేవాలయాల్లో రుక్మిణీ పాండురంగ స్వామి దేవతామూర్తుల విగ్రహాలను శోభాయానంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా హోమాలు, పూర్ణాహుతి హోమాలు నిర్వహించారు. భక్తులు భక్తిప్రపత్తులతో దేవతామూర్తులను తిలకించి తరించారు. అనంతరం దిండి భజనల నడుమ రుక్మిణీ పాండురంగస్వామి ఉత్సవ విగ్రహాలను హనుమద్ వాహన సేవలో ఉంచి నగర ప్రదర్శన చేశారు. కార్యక్రమాల్లో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు జవళకర్ శ్రీనివాసనరావు, ఖమిత్కర్ శ్రీనివాసరావు, జవళకర్ రవీంద్రనాథ్ రావు, టీటీ నాగభూషన్‌రావు, ఉత్తకర్ మంజునాథ్ రావు, ఈఓ క్రిష్ణయ్య, నల్లయ్య, నారాయణమూర్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

పామిడి పట్టణంలోని కన్యకా పరమేశ్వరీమాత ఆలయంలో శుక్రవారం వాసవీ మాతృమండలి ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని శోభాయానంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తిగీతాలు ఆలపించారు. ప్రాతఃకాల అభిషేకం, నివేదన, మంగళహారతి గావించారు.

శాకంబరిగా రాజరాజేశ్వరి

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట సమీపంలో వెలసిన రాజరాజేశ్వరి దేవి ఆలయంలో మూలవిరాట్ శుక్రవారం శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారిని వివిధ రకాల కాయగూరలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో భక్తులు దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించాలి

తాడిపత్రి రూరల్/గుత్తిరూరల్/బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు అందిస్తామన్న రూ.20వేల పెట్టుబడి సాయాన్ని వెంటనే మంజూరు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు. తాడిపత్రి మండలంలోని చిన్నపోలమడ, యర్రగుంటపల్లి సచివాలయాల్లోని అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేయాలన్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, నాగరాజు, అనిల్, నీలకంఠ, శ్రీనివాసులు, ఆదినారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గుత్తి మండలంలోని కొత్తపేట గ్రామ సచివాలయం ఎదుట ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆందోళన చేశారు. అనంతరం వారు సచివాలయ ఉద్యోగికి వినతి పత్రం అందజేశారు. ప్రజా సంఘాల నాయకులు నిర్మల, మద్దిలేటి, వెంకటలక్ష్మి, రామలక్ష్మి, శ్యామల, అలివేలమ్మ, శివ, పద్మావతి పాల్గొన్నారు. అదేవిధంగా పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి ఆధ్వర్యంలో రైతులు సమస్యలు పరిష్కరించాలని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తహసీల్దార్ హనుమంతు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకటకొండ, నాయకులు సంజీవరెడ్డి, నెట్టికల్లు పెద్ద పుల్లయ్య, గంగయ్య, రాజు, చిన్న పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు మండల సమావేశం

పెద్దవడుగూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గోపీకృష్ణ శుక్రవారం తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

పామిడి: స్థానిక ఎంపీడీఓ సభాభవనంలో శనివారం ఉదయం 11కు మండల మీట్ నిర్వహించనున్నట్లు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.

రేపు రాతిదూలం లాగుడు పోటీలు

గార్లదిన్నె: మండల కేంద్రంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నారు. శుక్రవారం గ్రామస్తులు, నిర్వాహకులు మాట్లాడుతూ రాతి దూలం లాగుడు పోటీల్లో గెలుపొందిన వృషభాల యజమానులకు దాతల సహకారంతో బహుమతులు అందజేస్తామన్నారు. బహుమతులు వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేల నగదు అందిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

వివాహిత మృతి

తాడిపత్రి రూరల్: మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఉంటున్న వివాహిత జయమ్మ(28) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని అప్‌గ్రేడ్ సీఐ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. మూడు రోజుల క్రితం అప్పు విషయమై భర్త ధనుమయ్యతో గొడవపడి ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిందన్నారు. బంధువులు ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందింది. వారికి పిల్లలు ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రైస్ మిల్లులో తనిఖీ

తాడిపత్రి రూరల్: పట్టణ సమీపంలోని అప్‌గ్రేడ్ రూరల్ పోలీసు స్టేషన్ వద్ద ఉన్న రైస్ మిల్లులో శుక్రవారం సీఎస్‌డీటీ రాజా సిబ్బందితో తనిఖీలు చేశారు. తనిఖీల్లో పురుగులు పట్టిన సోనా మసూరి బియ్యం కనిపించలేదని ఆయన తెలిపారు. రైస్ మిల్లులో బియ్యం స్టాక్‌ను తనిఖీ చేశారు. పురుగు పట్టిన బియ్యాన్ని పాలిష్ చేయరాదని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని యజమానిని హెచ్చరించారు.

మామిడి చెట్ల నరికివేత

పెద్దవడుగూరు: మండలంలోని పి.వీరన్నపల్లిలో గురువారం రాత్రి రైతు రెడ్డప్పరెడ్డి పొలంలో 150 మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్నరెడ్డప్ప తెలిపారు. కాగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని మామిడి మొక్కలు నరికిన పొలాన్ని పరిశీలించి, బాధిత రైతుతో మాట్లాడారు.

గడ్డి వాము దగ్ధం

యాడికి: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం గడ్డి వాము దగ్ధమైంది. పోలీసుల వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన తోట నారాయణ రెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలోని దొడ్డిలో రూ.50వేల విలువ చేసే వేరుశనగ , వరిగడ్డి నెల క్రితం వాము వేశాడు. గురువారం సాయంత్రం తన కల్లం దొడ్డిలోని వాములకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో పూర్తిగా కాలిపోయాయి. సీఐ నాగార్జున రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి కాలిన గడ్డి వాములను పరిశీలించారు.

అభివృద్ధి పనులకు సహకరిస్తాం



మాట్లాడుతున్న కౌన్సిలర్ ఫయాజ్‌బాషా

తాడిపత్రి రూరల్: మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులకు తన వంతు సహకారం అందిస్తానని వైఎస్సార్‌సీపీ 2వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్‌బాషా తెలిపారు. స్థానిక కౌన్సిల్ హాలులో శుక్రవారం చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి చేత ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్‌తోపాటు టీడీపీ కౌన్సిలర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఏ పార్టీ వారైనా సరే సమస్యలు చెపితే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఇందుకు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఫయాజ్ బాషా స్పందిస్తూ అభివృద్ధి కోసం మద్దతిస్తామన్నారు. అనంతరం అజెండాలోని అంశాలపై అమోదం తెలిపారు.

మద్యం మత్తులో ఘర్షణ

తాడిపత్రి అర్బన్: మద్యం మత్తులో ఘర్షణ పడిన ఘటనలో ఇద్దరు యువకులకు గాయాలైనట్లు అర్బన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సీఐ కథనం మేరకు.. పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన రామాంజనేయులు, పరుశురాం స్నేహితులు. వీరు గురువారం రాత్రి ఫుల్‌గా మద్యం సేవించి, ఆ మత్తులో ఇద్దరి మధ్య వాగ్వాదం మొదలై ఘర్షణకు దారితీసింది. ఒకరిపైఒకరు దాడులు చేసుకోవడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఇద్దరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'కేజీబీవీ సిబ్బంది, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోండి'

గుత్తి: విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేజీబీవీ సిబ్బంది, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షుడు వినోద్ డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నాయకులు కిరణ్, ధనుష్, ఈశ్వర్, హరీష్ తదితరులతో కలిసి ఎంఈఓ కార్యాలయానికి వెళ్లారు. వెంటనే కేజీబీవీ సిబ్బంది, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కేజీబీవీలో ఉడకని అన్నం, నీళ్ల పప్పు పెడుతున్నా కూడా ఎందుకు తనిఖీ చేయడం లేదని, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంఈఓను ప్రశ్నించారు. కేజీబీవీ సిబ్బందితో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంతకు ముందు సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. హాస్టల్ విద్యార్థులకు వెంటనే పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

క్రికెట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విజేతల జట్లతో క్రికెట్ కోచ్‌లు

తాడిపత్రి అర్బన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్కూల్ క్రికెట్ పోటీల్లో తాడిపత్రి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో చుక్కలూరు జట్టుపై మౌర్య జట్టు, జూటూరు కేజీబీవీ జట్టుపై శ్రీచైతన్య టెక్నో స్కూల్ జట్టు, ప్రసాద్ కాన్సెప్ట్ స్కూల్ జట్టుపై ప్రకాశం ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించింది. బాలుర విభాగంలో చీమలవాగుపల్లి జట్టుపై యాడికి వాగ్దేవి స్కూల్ జట్టు, యాడికి మండలంలోని చిక్కేపల్లి జట్టుపై పెద్దపప్పూరు జెడ్పీ ఉన్నత పాఠశాల జట్టు, శ్రీవాణి అప్పర్ మీడియా స్కూల్ జట్టుపై శ్రీవాణి హైస్కూల్ జట్టు విజయం సాధించింది. విజేతలను ఏటీఎల్ లలిత, సీనియర్ కోచ్ సాధిక్‌వలి, ఆర్డీటీ క్రికెట్ కోచ్ భార్గవ్ సీనియర్ క్రీడాకారులు అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు మధు, గంగప్ప, ఆంజనేయులు, జ్యోతి, వేణు, కపిల్, చంద్ర, గణేష్, రాఘవ పాల్గొన్నారు.